ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
మంగళవారం 16 ఏప్రిల్ 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.158	230	262
సూర్యాపేట	రూ.130	230	260
నల్లగొండ	రూ.158	230	264

ఉష్ణోగ్రత గరిష్ఠం 41.0 కనిష్ఠం 24.2

నల్లగొండపైనే ఫోకస్



- రెండు లోక్‌సభ సీట్లు గెలవడమే లక్ష్యంగా పావులు
- దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలవాలనే సంకల్పంతో కాంగ్రెస్
- ఇక్కడినుంచే పునర్ వైభవం ప్రారంభిస్తామని బీఆర్ఎస్ సవాల్
- కమలదళంలోనూ గెలుస్తామనే ధీమా

నల్లగొండ, ఏప్రిల్ 15 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): లోక్‌సభ ఎన్నికల సమరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టిసారించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 12కి 11ఎమ్మెల్యే సీట్లను అత్యధిక మెజార్టీలతో సాధించినట్లే, నల్లగొండ, భువనగిరి లోక్‌సభ సీట్లనూ గెలిచి తీరుతామని కాంగ్రెస్ ప్రతిన పూనింది. ప్రతిష్ఠాత్మకమైన నల్లగొండ స్థానంలో అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించి మరోసారి జాతీయరికార్డు సాధిస్తామని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ స్థానంలో తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు దిగ్గజనేత రావి నారాయణరెడ్డి అప్పట్లో దేశవ్యాప్తంగా అత్యధిక మెజార్టీతో గెలుపొందగా, ఆ గౌరవంతో ఆయనతోనే పార్లమెంట్ భవనాన్ని ప్రారంభింపజేసిన విషయాన్ని ఈ నేతలు గుర్తుచేస్తున్నారు. భువనగిరి లోక్‌సభ స్థానంలోనూ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బంపర్ మెజార్టీతో గెలిపిస్తామని, ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. చైతన్యవంతమైన తీర్పులతో ఎప్పుడూ భిన్నత్వాన్ని ప్రదర్శించే నల్లగొండ జిల్లా ఓటర్లు ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి తీర్పునిస్తారనే అంశం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

నల్లగొండ నుంచే పునర్ వైభవం సాధించే లక్ష్యంతో బీఆర్ఎస్

అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాపైనే దృష్టి సారించారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలన్నట్లు అందివచ్చిన కృష్ణాజలాల వాటా సాధన, కరువు అంశాలను తెరమీదకు తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మొదటిసారి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన కేసీఆర్ నల్లగొండలోనే ఫిబ్రవరిలో కృష్ణాజలాల సాధనపై ప్రత్యేకంగా సభ నిర్వహించారు.

తాజాగా ఇటీవల ఉమ్మడి వరంగల్‌తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించి ఎండిన పంటలను పరిశీలించడంతో పాటు ఈ కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించడంతో పాటు, పంటనష్టపరిహారమివ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పర్యటనల తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి జిల్లాలో పర్యటించి రెండు సీట్లను గెలిచి ఇక్కడి నుంచే పార్టీ పునర్ వైభవానికి శ్రీకారం చుడతామని సవాల్ విసురుతున్నారు. 2018 ఎన్నికల్లోనూ ఉమ్మడి జిల్లాలో 12కి 10 ఎమ్మెల్యే సీట్లు బీఆర్ఎస్ గెలిచినా, ఆ తర్వాత ఆరు నెలల్లో వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో రెండు సీట్లనూ కాంగ్రెస్సే గెలిచిందని, వారి స్ఫూర్తితోనే మనమూ ఈ లోక్‌సభ ఎన్నికల్లో రెండు సీట్లలో నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి క్యామ మల్లేశ్‌ను గెలిపించి ఇక్కడి నుంచే పార్టీ పునర్ వైభవాన్ని ప్రారంభిద్దామని మాజీ మంత్రులు క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు.

కమలవికాసం ఖాయమనే ధీమా

ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావవంతమైన ఓట్లు సాధించడం మినహా ఇప్పటివరకు సీట్లు గెలుపొందలేకపోయిన బీజేపీ ఈసారి ఉమ్మడి జిల్లాలో తమ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమనే ధీమాలో ఉంది. గెలవాలనే ఏకైక ఎజెండాతో ఆ పార్టీ అభ్యర్థుల ఎంపికలోనూ సంప్రదాయ విధానాలకు స్వస్తిచెప్పి, బీఆర్ఎస్ పాత కాపులకే టిక్కెట్లిచ్చింది. నల్లగొండ లోక్‌సభ నుంచి మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికకు ముందే ఆ పార్టీలో చేరిన మాజీ ఎంపీ డాక్టర్ బూరనర్సయ్యగౌడ్‌కు టిక్కెట్ ప్రకటించింది. ఈయన 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు. మరోవైపు నల్లగొండ లోక్‌సభ నుంచి ఇటీవలే పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని ఖరారుచేసింది. ఈయన హుజూర్‌నగర్ నుంచి బీఆర్ఎస్ తరుపున ఒక పర్యాయం గెలుపొందగా, రెండు పర్యాయాలు ఓటమిపాలయ్యారు. ఈయనతో పాటు మరో మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డిని సైతం పార్టీలోకి తీసుకువచ్చేందుకు అధిష్ఠాన ముఖ్యులు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల వాతావరణం దగ్గరపడేకొద్దీ బీజేపీలోకి మరిన్ని చేరికలుంటాయని చెబుతున్నారు. ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమనే వాతావరణం నెలకొందని, యువత, బీసీ వర్గాల్లో తమ పార్టీకి ఆదరణ పెరిగిందని ఈఎన్నికల్లో గెలిచి సత్తాచాటుతామనే ధీమా ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాపైనే మూడు ప్రధాన పార్టీలు దృష్టిసారించడంతో ప్రజాక్షేత్రంలో రాజకీయవేడి పెరిగింది. ఇప్పటికే గ్రామస్థాయివరకు అభ్యర్థులపైనా, పార్టీల ఎజెండాలపైనా చర్చ మొదలవడం లోక్‌సభ ఎన్నికల్లో కొత్త పరిణామంగా భావిస్తున్నారు.

లోక్‌సభ ఎన్నికల్లోపు గులాబీదళాన్ని పటిష్ఠం చేసేందుకు అధిష్ఠానం చర్యలు తీసుకుంటోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా స్థానిక నేతలతో సమీక్ష సమావేశాలు పూర్తి చేసింది. తాజాగా భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తోంది.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

గులాబీ దళం పటిష్ఠతపై నజర్



- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా క్షేత్రస్థాయిలోకి బీఆర్ఎస్ అధిష్ఠానం
- అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సన్నాహక సమావేశాలు
- అన్ని పార్టీలు సమీక్షల్లో బిజీబిజీ
- రంగంలోకి సీపీఎం

లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నదే ఈ సమావేశాల్లో ప్రధాన ఎజెండాగా నిర్ణయించారు. అయితే తెలంగాణలో ఉద్యమ పార్టీగా రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ అనూహ్యంగా గద్దె దిగిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. పార్టీ బలోపేతంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై చర్చించనున్నారు. క్షేత్రస్థాయిలోని నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు బీఆర్ఎస్ అధిష్ఠానం నిమగ్నమైంది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ, భూమి ఉన్నంత వరకూ ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఇటీవల భువనగిరిలో నిర్వహించిన సభలో ఆ పార్టీ సీనియర్ నేత టి.హరీశ్‌రావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరిన్ని సభలు నిర్వహించి, పార్టీ నేతల్లో ఉత్సాహాన్ని నింపేందుకు సన్నాహాలు చేస్తోంది. భువనగిరి నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి, మునుగోడు, జనగామ, ఇబ్రహీంపట్నం, నకిరేకల్, ఆలేరు, భువనగిరిలో ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలన్నీ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగాయి. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో చురుకైన పాత్ర పోషించాలి

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేలు చురుకైన పాత్ర పోషించాలని అధిష్ఠానం సూచించింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించింది. అయితే బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఇటీవ ల జరిగిన ఎన్నికల్లో భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ స్థానాల్లో క్లీన్‌స్వీప్‌గా ఓడిపోయింది. జనగామ, సూర్యాపేట మినహా అన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకుల బాగోగులు ఇన్నాళ్లుగా చూసుకున్న మాజీ ఎమ్మెల్యేలు ఓట మి నైరాశ్యంతో నియోజకవర్గాలకు కాస్త దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేంతా కూడా నియోజకవర్గాలను చుట్టేస్తూ... లోక్‌సభ ఎన్నికల్లో చురుకైన పాత్ర పో షించాలని అధిష్ఠానం సూచించినట్లు సమాచారం. పార్టీలోని సీనియర్ నేతలతో సమన్వ యం చేసుకుంటూ, పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేసేందుకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధిష్ఠానం సూచించింది.

రంగంలోకి సీపీఎం

లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్‌ను అభ్యర్థిగా బరిలో దింపింది. రాష్ట్రంలో సీపీఎం భువనగిరి స్థానం నుంచి పోటీలో ఉంటుందని అధిష్ఠానం ప్రకటించింది. ఉద్యమ నేపథ్యంలో ఉన్న నియోజకవర్గాలు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. వామపక్షాల నుంచి సీపీఎం రంగంలో ఉండగా... సీపీఐ సైతం తమకు రాష్ట్రంలో ఒక ఎంపీ స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరింది. అయితే నల్లగొండ, భువనగిరి స్థానాలను అభ్యర్థులు ప్రకటించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై సీపీఐ భవిష్యత్ ఆధారపడి ఉండగా... సీపీఎం మాత్రం ఒంటరిగానే పోటీకి సిద్ధమవుతోంది.

అన్ని పార్టీలు సమీక్షల్లో బిజీబిజీ

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు సమీక్షల్లో బిజీబిజీగా ఉన్నాయి. కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే నియోజకవర్గాలవారీగా ఇన్‌చార్జీలను నియమించింది. ఈ మేరకు ఆయా పార్టీల సీనియర్ నేతలతో పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం వ్యూహాలు రచిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ సైతం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టింది. నియోజకవర్గాలవారీగా పార్టీలోని సీనియర్ నేతలను ఇన్‌చార్జీలగా నియామకాలు చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం రెండు పార్లమెంట్ స్థానాలున్నాయి. భువనగిరి పార్లమెంట్ స్థానం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఈ నియోజకవర్గం యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, జనగాం జిల్లాల పరిధిలో ఉంటుంది. భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, జనగామ అసెంబ్లీ నియోజకవర్గాలు భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంటాయి. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో నల్లగొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, దేవరకొండ నియోజకవర్గాలున్నాయి. నియోజకవర్గాలవారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆయా పార్టీలను బలోపేతం చేయడంతోపాటు లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు బీజేపీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ముందస్తుగానే భువనగిరి అభ్యర్థిగా మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, నల్లగొండ అభ్యర్థి సైదిరెడ్డిని ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రంగంలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి క్యామ మల్లేష్ బరిలోకి దింపింది. ఈమేరకు నియోజకవర్గాల్లో ముమ్మరంగా ప్రచారాన్ని చేపట్టేందుకు స్వయంగా రాష్ట్ర నాయకత్వాలు షెడ్యూల్‌ను రూపొందించాయి. తెలంగాణలో బీజేపీ పాగా వేసేందుకు అగ్రనేతల్లో ప్రచారానికి తెరలేపుతోంది. ఇప్పటికే ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాతోపాటు పలువురు కేంద్ర మంత్రులతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తుంది. ఏఏ నియోజకవర్గాలలో అగ్రనేతలతో ప్రచారాన్ని చేపట్టాలన్న అంశంపై సీరియస్‌గా చర్చిస్తోంది. తెలంగాణలో బీజేపీ కనీసం 10 లోక్‌సభ స్థానాల్లో గెలుపొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. తమకు అనుకూలంగా ఉన్న స్థానాల్లో ముమ్మరంగా ప్రచారాన్ని చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించలేదు. ప్రస్తుతం పార్టీ పెద్దలతో సమాలోచనలు చేస్తున్నారు.

స్థానిక నేతలను కాపాడుకునే పనిలో బీఆర్ఎస్



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బీఆర్ఎస్ సీనియర్ నేతలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల వలసలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే పలు మునిసిపాలిటీల్లో పార్టీలకతీతంగా చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానాలు కూడా ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సంస్థాగతంగా పటిష్ఠంగా ఉంటేనే లోక్‌సభతోపాటు రానున్న ఎన్నికల్లో విజయం సాధించే అవకాశం ఉంది. దీంతో పార్టీలోని సీనియర్ నేతలతోపాటు ఎంపీపీలు, జడ్పీటీసీలు, మునిసిపల్ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర నేతలతో అధిష్ఠానం పెద్దలు సంప్రదింపులు జరుపుతున్నారు. పార్టీపరంగా అన్ని విధాలా భవిష్యత్ ఉంటుందని, పార్టీ మారొద్దని సూచిస్తున్నారు. ఇటీవల భువనగిరితోపాటు పలు మునిసిపాలిటీ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో పార్టీ కొంత బలహీనపడింది. దీంతో వెంటనే బీఆర్ఎస్ అధిష్ఠానం మేల్కొని ఆలేరు, సూర్యాపేట మునిసిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు వీగిపోయేలా ప్రయత్నాలు చేసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింత బలపడుతుందని, తెలంగాణలో సమస్యలపై పోరాడేది తమ పార్టీ అనే భావనను నేతలు, కార్యకర్తల్లో నింపేందుకు అధిష్ఠానం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది.

త్వరలో మరో ఉప ఎన్నిక

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం
- పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసేలోగా నిర్వహిస్తే మేలంటున్న పలువురు
- అనువైన తేదీల వివరాలు అడిగిన ఈసీ
- తగ్గిన ఓటర్ల సంఖ్య



భువనగిరి టౌన్, ఏప్రిల్ 15: ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో త్వరలో మరో ఎన్నికల నగారా మోగనుంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఇటీవలే ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మే 13న జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అనువైన తేదీలను సూచించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులను ఎన్నికల కమిషన్ కోరింది. రాష్ట్ర అధికారులు తేదీలను సూచించిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. వారం, పది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే ఎమ్మెల్సీ పదవిపై కన్నేసిన ప్రధాన పార్టీల నాయకులు పనిలో పనిగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని అవకాశంగా తీసుకుంటూ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఓటర్లకు దగ్గర అయ్యేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4 వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున ఆలోగా ఎమ్మెల్సీ ఎన్నికల తంతు పూర్తి చేస్తే బాగుంటుందని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి ప్రభుత్వ విధులకు ఆటంకంగా మారి కోడ్ కష్టాలు మరింతకాలం కొనసాగుతాయని ప్రజలు అంటున్నారు. ఇదిలా ఉండగా, అధికారులు తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 4,61,806 మంది ఓటర్లు ఉన్నారు. కాగా, 2021లో జరిగిన ఎన్నికల్లో 5,05,565 మంది ఓటర్లు ఉన్నారు. గతంతో పోలిస్తే 43,759 ఓటర్లు తగ్గారు. ఓటు నమోదుకు పట్టభద్రుల నిరాసక్తి కారణంగానే తగ్గినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, గతంతో పోలిస్తే మహిళా ఓటర్లు 1,930 మంది పెరగడం గమనార్హం. పురుష ఓటర్లు 45,627, ఇతరులు 62 మంది తగ్గారు. 2021 ఎన్నికల ఓటర్ జాబితా ప్రకారం పురుషులు 3,32,634మంది, మహిళలు 1,72,864మంది, ఇతరులు 67మంది, మొత్తం 5,05,565 మంది ఓటర్లు ఉన్నారు. తాజా జాబితా ప్రకారం పురుషులు 2,87,007 మంది, మహిళలు 1,74,794 మంది, ఇతరలు ఐదుగురు, మొత్తం 4,61,806 మంది ఓటర్లు ఉన్నారు.

ఎన్నికల నిర్వహణకు రాజకీయపక్షాలు సహకరించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 15: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలై 25వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. 26న నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహరణ ఉంటుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. నామినేషన్ వేయడానికి ముందే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల వ్యయం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.12,500, సాధారణ అభ్యర్థులు రూ.25వేల సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

యాసంగి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బు జమ కావడంలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిల్లర్లు ప్రభుత్వం సూచించిన విధంగా జాప్యం లేకుండా సీఎంఆర్ ఇవ్వాలన్నారు. వ్యవసాయాధికారులు ట్రక్ షీట్ తెప్పించుకొని సాధ్యమైనంత త్వరగా ట్యాబ్‌లో ఆన్‌లైన్ చేయాలని, ఇందులో ఆలసత్వం చేయవద్దన్నారు.తాలు విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. మిల్లర్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తక్కువ ధరకు కొనుగోలు చేసినట్టు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నీడ, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ కేంద్రం వద్ద టార్పాలీన్లు సిద్ధంగా ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడీ శ్రీకాంత్, సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావు,డీసీవో కిరణ్‌కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవమికి రామాలయం ముస్తాబు



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన రామాలయం



నేడు స్వామివారి ఎదుర్కోలు

నల్లగొండ కల్చరల్, ఏప్రిల్ 15: రాష్ట్రంలో రెండో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన జిల్లా కేంద్రంలోని రామగిరి సీతారామచంద్రస్వామి ఆలయం శ్రీరామ నవమి ఉత్సవాలకు ముస్తాబైంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కల్యాణ వేదికను ముస్తాబుచేశారు. భక్తుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఇక్కడి కల్యాణానికి జిల్లా నలుమూల నుంచేగాక రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు హాజరవుతారు. దీంతో అందుకు అనుగుణంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక వసతులు కల్పించారు. ఇదిలా ఉండగా, స్వామివారి బ్రహ్మోత్సవాలకు రుత్వికులు, అర్చకులు సోమవారం మంత్రోచ్చరణ నడుమ అంకురార్పణ చేశారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో జయరామయ్య మాట్లాడుతూ, ఆరు రోజుల పాటు నిర్వహించే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించామన్నారు. స్వామివారి ప్రసాదం, నిత్య అన్నప్రసాద వితరణ వంటి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. 16న అగ్నిప్రతిష్ఠాపన, హోమం, ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించనున్నారు. 17న మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి తిరుకల్యాణం, సాయంత్రం హనుమాత్ వాహన సేవ నిర్వహించనున్నారు. 18న హోమబలిహరణ, 19న దివ్య రథోత్సవం, 20న స్వామివారి ఏకాంత సేవ ఉండనుంది.

మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు

ఎస్పీ చందనాదీప్తి



నల్లగొండ టౌన్, ఏప్రిల్ 15: మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులైతే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని, వారికి వాహనాలు ఇవ్వకూడదని ఎస్పీ చందనాదీప్తి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా విధిస్తున్నామన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలపై వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అతివేగంగా,అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికావొద్దని సూచించారు.ఎవరైనా మైనర్లు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నందికొండలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



పైలాన్ కాలనీలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్న మునిసిపల్ సిబ్బంది

నాగార్జునసాగర్, ఏప్రిల్ 15: నందికొండ(నాగార్జునసాగర్) మునిసిపాలిటీలో పైలాన్ కాలనీ ప్రజలకు ట్యాంకర్ల ద్వారా అధికారులు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇక్కడి ఫిల్టర్ హౌస్‌లో మోటార్లు మరమ్మతులకు గురికావడంతో మూడు రోజులుగా తాగు నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్పందించిన మునిసిపల్ కమిషనర్ శ్రీను మునిసిపాలిటీ ట్యాంకర్ల ద్వారా పైలాన్ కాలనీకి నీటి సరఫరా చేయిస్తున్నారు. నీరు వృథా కాకుండా కమిషనర్ పర్యవేక్షిస్తున్నారు. మోటార్ల మరమ్మతులకు మరో రెండు రోజుల సమయం పడుతుందని, అప్పటి వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని కమిషనర్ తెలిపారు.

గొంగిడికి కేటీఆర్ అభినందనలు



డీసీసీబీ చైర్మన్‌ను అభినందిస్తున్న కేటీఆర్

నల్లగొండ, ఏప్రిల్ 15: సహకార రంగంలో చేసిన కృషికి ఇటీవల ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ జాతీయ ఉత్తమ అవార్డును అందుకున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతను మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం అభినందించారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు: ఆర్డీవో

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 15: ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని పీఎస్‌సీఎస్ నిర్వాహకులను ఆర్డీవో ఎన్.రవి ఆదేశించారు. సోమవారం నల్లగొండ మండలంలోని అన్నెపర్తి గ్రామం, నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో పీఎస్‌సీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులకు తాగునీరు, టెంటు, ఇతర వసతులు కల్పించాలన్నారు. వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేసి ఎగుమతి చేయాలన్నారు. ఆయన వెంట నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్, నార్కట్‌పల్లి నాయబ్ తహసీల్దార్ అజమ్, ఆర్ఐ తరుణ్, ఏఈవో విజయలక్ష్మి, సీఈవో వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

రైతులకు ముఖం చాటేసిన మంత్రి వెంకట్‌రెడ్డి

అమలుకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

మాజీ మంత్రి, పేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

•7లో..

గత పాలకుల నేరాలన్నీ బయటికి వస్తున్నాయి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

వరి కొయ్యలకు నిప్పుపెడుతూ రైతు మృతి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 15: పొలంలోని వరి కొయ్యలకు నిప్పుపెడుతూ ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఓ రైతు మృతిచెందాడు. సోమవారం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలోని చెరువపల్లిలో ఈ సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన బొల్లం లింగయ్యయాదవ్(80) తనకున్న ఎకరం 15గుంటల భూమిలో వరి సాగు చేశాడు. పంట కోసిన తర్వాత భూమిలో మిగిలిన వరి కొయ్యలు తగులబెట్టేందుకు సోమవారం మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో ఒంటరిగా వెళ్లాడు. వరి కొయ్యలు తగులబెట్టే క్రమంలో మంటలు చెలరేగాయి. మంటలు అతనికి అంటుకోవడంతో తట్టుకోలేక లింగయ్య స్పృహతప్పి కిందపడిపోయాడు. నిప్పులు అంటుకోవడంతో కాలిన గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన చుట్టుపక్కల రైతులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూసేసరికి లింగయ్య మృతిచెందాడు.

యాదగిరికొండపై హరిహరులకు పూజలు



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 15: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొలువైన యాదగిరికొండపై సోమవారం హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామిఅమ్మవార్లను మేల్కొలిపిన అర్చకులు మూలమూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు.సాయంత్రం వేళ అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటికమూర్తును అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 30,84,826ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్ రావు తెలిపారు. కాగా శివాలయంలో శ్రీసీతారామచంద్ర స్వామి వసంతోత్సవాలు కొనసాగుతున్నాయి. అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో ఏ.భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో దూశెట్టి కృష్ణ, పర్యవేక్షకుడు రామరావు, పూజారి దోర్బల శ్రీధరశర్మ, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.


తాను లేకున్నా.. ఐదుగురికి జీవం పోసి

● *బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవదానం*



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లికి చెందిన ఎమ్మార్పీఎస్ నేత అంబేడ్కర్ వెంకటయ్య (50) తాను మృతిచెందినా ఐదుగురికి జీవం పోశాడు. రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించగా, అవయవ దానం చేసేందుకు కుటుం బ సభ్యులు అంగీకరించారు. కొండమల్లేపల్లికి చెందిన ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబేడ్కర్ వెంకటయ్య రియల్‌ఎస్టేట్ రంగంలో ఉంటూ కుటుంబంతో హైదరాబాద్‌లోని తుర్క యాంజల్‌లో నివసిస్తున్నాడు. ఈ నెల 14వ తేదీన తుర్కయంజాల్ నుంచి కొండమల్లేపల్లికి వస్తుండగా మార్గమధ్యలో ఆగపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం హైద రాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా, బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. వారి సూచన మేరకు అవయవదానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించడంతో ఆదివారం వైద్యులు వెంకటయ్య నుంచి కాలేయం, కిడ్నీ, గుండె, నేత్రాలు, ఊపిరితిత్తులను సేకరించారు. అవయవ దానం చేసేందుకు అంగీకరించిన వెంకటయ్య భార్య కవిత, కుమారుడు అనిల్, కుమార్తె అంకితను స్థానికులు అభినందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వెంకటయ్య మృతదేహానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.

RE RELEASING ON 19TH APRIL
ADVANCE BOOKING FULL SWING



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30
దేవి - ఆర్‌టిసిక్రాస్‌రోడ్స్ 8.30am | పుష్ప 70 - వనస్థలిపురం 8.00am
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.30,11.30 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
మహాలక్ష్మి 70 - కొత్తపేట 8.05am | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 8.00am
BR హైటెక్ 70 - మాదాపూర్ 8.00am | తారకరామ - కాచిగూడ 8.00am
భుజంగ 70 - జీడిమెట్ల 8.00am | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am (special morning Show)
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.20,7.30,10.35
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.15,1.25,7.35,10.30
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
జెమిని 70ఎంఎం - వరంగల్ 8.00am | శ్రీదేవి - హన్మకొండ 10.50am
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల

RAAMA FILMS 98490 10099

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల

PRK FILMS 8919077130/9154578901

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల

వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | శ్రీసాయిరాజ 70ఎంఎం - ముషీరాబాద్
SRI VEERABHADRA FILM DISTRIBUTORS

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల

సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట | SV సినీప్లెక్స్ 70ఎంఎం - పటాన్‌చెరు | లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల


అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
SRIMANI ENTERTAINMENTS 9849703118



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in Hyderabad (Single Screen)
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | ఇంద్ర పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 2.30pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల

ONE MEDIA (GANESH) 9296509333



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సినీటౌన్ ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.15pm
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,6.30 | కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

గత పాలకుల నేరాలన్నీ బయటికివస్తున్నాయి

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 15: గత ప్రభుత్వ పాపాలు, నేరాలు నాలుగు నెలలుగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన నీటిసంఘం మాజీ వైస్ చైర్‌పర్సన్, సీపీఐ నాయకురాలు కప్పల లింగమ్మ సంతాపసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వైపు ఇచ్చిన హామీలు అమలు చేస్తూనే మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పదేళ్లలో చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తోందన్నారు. బీజేపీ, కేసీఆర్ చేస్తున్న రైతు దీక్షలను చూసి సమాజం నవ్వుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా ఏం చేసిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రైతు దీక్షలు చేస్తున్నారని ప్రశ్నించారు. పదేళ్లుగా బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేయనివి, 120రోజుల్లో కాంగ్రెస్‌ను చేయాలని ఎలా ప్రశ్నిస్తారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రైతులను పట్టించుకోలేదని, వ్యవసాయాన్ని విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేసిందని, ఈ నాలుగు నెలల్లో కొంతైనా మేలు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుంటే బీజేపీ, బీఆర్ఎస్‌కు వేసిన శిక్షనే ప్రజలు కాంగ్రెస్‌కు వేస్తారని తెలిపారు. 120రోజుల కాంగ్రెస్ పాలనకే ఎందుకు బీజేపీ, బీఆర్ఎస్ ఉలిక్కిపడుతున్నాయని ప్రశ్నించారు. ఎవరు అవునన్నా, కాదన్నా కమ్యూనిస్టులు బలపర్చిన కూటమికే రానున్న ఎన్నికల్లో విజయం సాధ్యమని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మెజార్టీ సీట్లు వస్తాయని తెలిపారు. గతంలో ఎకరాకు రూ.10వేలు పంట నష్ట పరిహారం ఇస్తానన్న మాజీసీఎం కేసీఆర్ అది ఇవ్వకుండా ఇప్పుడు రూ.25వేలు ఇవ్వాలని అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అకాల వర్షాలు, సాగునీరులేక ఎండిన పంటలకు ఎకరానికి ప్రభుత్వం రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, నాయకులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, నెలికంటి సత్యం, సృజన, మల్లీశ్వరీ పాల్గొన్నారు.

రైతులకు మొఖం చాటేసి తిరుగుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

● మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



అభివాదం చేస్తున్న మాజీమంత్రి, జడ్పీచైర్మన్, మాజీ ఎమ్మెల్యేలు

భువనగిరి రూరల్, ఏప్రిల్ 15: అమలుకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు చేతకాని వాళ్లని, జిల్లామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రతి సందర్భంలో రైతులకు మొఖం చాటేసి తిరుగుతున్నారని మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన భువనగిరి బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధాల మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నిలువెల్లా మోసానికి గురి చేసిందన్నారు. ప్రభుత్వాన్ని నడపలేక, కరువును ఎదుర్కోలేక, కరెంట్‌ను సక్రమంగా ఇవ్వకుండా ప్రతిసారీ మాజీ సీఎం కేసీఆర్‌ను ఆడి పోసుకోవడం కాంగ్రెస్ నాయకులకు పరిపాటి అయిందన్నారు. 420హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేరలేదని, ప్రజలు మీ లాగులను ఊడగొడతారని అన్నారు. మార్పు తెస్తామంటే ప్రజలు మీకు(కాంగ్రెస్) పట్టం కట్టారని, మార్పు వచ్చిందని భావించిన రైతుల పంటలు ఎండి పోతున్నాయని, దొంగతనాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. మిర్యాలగూడలో ధాన్యం కొనుగోలు మిల్లర్లపై చర్యల గురించి కలెక్టర్‌కు ఇచ్చిన ఆదేశాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర ఇవ్వడం మానేశారని దీనిపై మీ వివరణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డిని ప్రశ్నించారు. మోదీని ఎదిరించిన వ్యక్తి కేసీఆర్ అని, కేసీఆర్ ముందు కాంగ్రెసోళ్లు గోటికి కూడా పనికిరారన్నారు. 2014 ముందు ఉన్న దుర్భర పరిస్థితులు ప్రస్తుతం కళ్లెదుట కదులాడుతున్నాయన్నారు. ఆడ బిడ్డలు ఖాళీ బిందెలు పట్టుకొని నీళ్ల కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి వచ్చిందని తాగు, సాగునీళ్లు లేవని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టే విధంగా ఓటర్లను చైతన్య పరిచి బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు సైనికుల్లా పని చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కార్యకర్తలు సమష్టిగా సైనికుల వలే పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, నల్లమాస రమేష్, ర్యాకల శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, జనగాం పాండు, ఏవీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



SENSATIONAL HIT నేడే చూడండి

శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకట్

సూర్యాపేటరూరల్, ఏప్రిల్ 15: రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ క్రియాశీలకంగా వ్యవహరించిందని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండల పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, రెండూ ఒకటేనన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బీజేపీ ఏజెంట్ అని, బీజేపీ అభ్యర్థి బీఆర్ఎస్ ఏజెంట్ అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను పక్కన పెట్టామని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని పక్కన పెట్టాల్సి సమయం వచ్చిందన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోంది తప్ప అభివృద్ధి చేయడం లేదన్నారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీ జరిగినప్పుడు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎన్ఎస్‌యూఐ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఇన్‌చార్జి మహ్మద్ ఫహాద్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తండు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

భువనగిరిలో కాంగ్రెస్, సీపీఎం మధ్యే పోటీ



సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్, మల్లు లక్ష్మి

తుంగతుర్తి, ఏప్రిల్ 15: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్, సీపీఎంల మధ్యే పోటీ ఉంటుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మల్లు లక్ష్మి, సీపీఎం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండీ. జహంగీర్ అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో పూర్తిగా అవినీతి ఊబిలో కూరుకుపోయిందన్నారు. ఆ పార్టీ అభ్యర్థిని ప్రజలు తిరస్కరిస్తారన్నారు. 30సంవత్సరాలుగా పోరాడుతున్న సీపీఎం అభ్యర్థిని గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజాగొంతుక అవుతారన్నారు. భువనగిరి నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్య కీలకంగా ఉందని, పూర్తిగా సమస్యల వలయంలో ఉందన్నారు. ఈ నెల 19న జహంగీర్ నామినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం తదితరులు ఉన్నారు.

కమీషన్ల బ్రోకర్ జగదీష్‌రెడ్డి: డీసీసీ



శంకర్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న గుర్రంపోడు ఎంపీపీ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, గుర్రంపోడు, ఏప్రిల్ 15: కమీషన్లు వసూలు చేసి మాజీ సీఎం కేసీఆర్ అకౌంట్‌కు పంపే బ్రోకర్ మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అని నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ విమర్శించారు. మిర్యాలగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డిపై జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 1,102మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఇంకితజ్ఞానం లేకుండా పోయిందన్నారు. గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, తలకొప్పుల సైదులు, సర్వయ్య, రంగినేని నర్సింహ్మారావు, వెంకటేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టు నీటి విడుదల

● వేసవి దృష్ట్యా తాగు, సాగు నీటి అవసరాల కోసం సరఫరా ● 26 చెరువులు, కుంటలను నింపేందుకు ప్రణాళిక



మూడు షెట్టర్ల నుంచి వస్తున్న నీరు

డిండి, ఏప్రిల్ 15: వేసవి దృష్ట్యా తాగునీటి అవసరాలు, ఎండుతున్న పైర్లను కాపాడేందుకు డిండి ప్రాజెక్టు నుంచి నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం నీటిని విడుదల చేశారు. దీంతో డిండి, చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని 26 చెరువులు, కుంటలను డిండి ప్రాజెక్టు నీటితో నింపనున్నారు. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 36 అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 30 అడుగుల నీరు నిల్వ ఉంది. యాసంగిలో డిండి మండలంలో 3900 ఎకరాల్లో వరి సాగు చేయగా వర్షాభావ పరిస్థితులు, మండుతున్న ఎండలతో పైర్లు ఎండిపోతున్నాయి. గోనకోలు, బొగ్గులదొన, జైత్యతండా, కాలియాతండా, చెరుకుపల్లి, టీగౌరారం, తవకలాపూర్, చెరుకుపల్లి గ్రామాల్లో బోరుబావుల కింద సాగుచేసిన పంట చేలు ఎండుతున్నాయి. డిండి మండలంలో గత ఏడాది ఆగస్టు నెలలో 136 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావల్సి ఉండగా కేవలం 20సెంటీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. అక్టోబరు నెలలో 100 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం సెంటీమీటర్ వర్షపాతం నమోదైంది. దీంతో పూర్తిగా భూగర్భజలాలు అడుగంటాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నుంచి సేపీజీ, సెప్టెంబరులో ఎగువన కురిసిన వర్షాల వల్ల కారణంగా డిండి ప్రాజెక్టులోకి 30 అడుగుల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 30 అడుగుల మేర నీరు నిల్వ ఉంది. నీటిని విడుదల చేయటంతో చందంపేట, నేరేడుగొమ్ము మండలాలలోని చెరువులు కుంటలు నింపడంతో తాగునీటి అవసరాలతో పాటు పశువులకు తాగునీరు అందనుంది. 15రోజులపాటు నీటి విడుదల కొనసాగనుంది. 2022 జూన్ నెలలో వానాకాలం సాగుకు నీటిని విడుదల చేయగా, మిగిలిన 27అడుగుల నీటిని షట్టర్ల మరమ్మతుల నిమిత్తం దిగువకు వదిలారు. 2023 వానాకాలం సీజన్‌కు వర్షాలు లేక ప్రాజెక్టుకు నిండకపోవటంతో నీటిని విడుదల చేయలేదు.



విజయవంతమైన 3వ వారం
SHATTERING RECORDS
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.00,9.15



విజయవంతమైన 2వ వారం
SUMMER FAMILY ENTERTAINER

సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

యువకుడి ప్రాణం తీసిన ఈత సరదా



శ్రవణ్‌కుమార్(ఫైల్)

చిట్యాల, ఏప్రిల్ 15: ఈత సరదా ఓ యువకుడి ప్రాణం తీసింది. స్నేహితులతో కలిసి స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొట్టేందుకు వచ్చిన ఆ యువకుడు డైవ్ కొట్టే సయయంలో తల భాగం స్విమ్మింగ్‌పూల్ అడుగుకు తాకి తీవ్ర గాయమైంది. పరిస్థితి విషమంగా ఉండడంతో స్నేహితులు ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందాడని డాక్టర్లు నిర్ధారించారు. సోమవారం నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఈ సంఘటన జరిగింది. చిట్యాల-2 ఎస్ఐ లింగయ్య తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. చిట్యాల శివారు రైల్వే ట్రాక్ సమీపంలోని వ్యవసాయ బావి వద్ద కందాడి కృష్ణారెడ్డి మూడు నెలలుగా స్విమ్మింగ్ పూల్ నిర్వహిస్తున్నాడు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన నూనె శ్రవణ్‌కుమార్(22), అతని స్నేహితులు సాయికుమార్, వెంకన్న, బాలాజీలు ఈత కొట్టేందుకు సోమవారం చిట్యాలలోని స్విమ్మింగ్‌పూల్‌కు వెళ్లారు. ఆరు ఆడుగుల లోతులో ఉన్న స్విమ్మింగ్‌పూల్‌లో ఈత కొట్టేందుకు శ్రవణ్‌కుమార్ దూరం నుంచి వచ్చి డైవ్ చేయడంతో తల నేరుగా పూల్ అడుగు భాగానికి తాకి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్నేహితులు శ్రవణ్‌కుమార్‌ను వెంటనే చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. డిగ్రీ పూర్తిచేసి హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న శ్రవణ్‌కుమార్ ఉగాది పండుగకు స్వగ్రామానికి వచ్చాడు. తల్లిదండ్రులు గ్రామంలోనే వ్యవసాయ కూలీలుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. స్విమ్మింగ్‌పూల్ నిర్వహణలో నిబంధనలు పాటించలేదని, సంఘటన జరిగిన సమయంలో ట్రైనర్లు లేరని, ఆ కారణంగానే తమ కుమారుడు నీటిలో మునిగి మృతిచెందాడని తల్లి నూనె బుగ్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్వాహకుడు కందాడి కృష్ణారెడ్డిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల-2 ఎస్ఐ లింగయ్య తెలిపారు. స్విమ్మింగ్ పూల్ నిర్వహణకు అనుమతి ఉందా లేదా అనే అంశంపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో జింక మృతి

మర్రిగూడ, ఏప్రిల్ 15: కుక్కల దాడిలో జింక మృతిచెందింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం దామెరభీమనపల్లి గ్రామ శివారులో సోమవారం జరిగింది. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రవీందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. దామెరభీమనపల్లి గ్రామంలోని కొత్తకాలనీ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద జింక మధ్యాహ్నం తిరుగుతుండగా గమనించిన సమీపంలో ఉన్న గ్రామ కుక్కలు దానిని వెంబడించి తీవ్రంగా గాయపరిచాయి. కొద్ది దూరంలో ఉన్న కాలనీ వాసులు గమనించి కుక్కలను తరిమికొట్టి జింకను పట్టుకున్నారు. ఈ విషయం కాలనీ వాసులు తమకు సమాచారం ఇచ్చారని ఫారెస్టు అధికారులు తెలిపారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని కుక్క దాడిలో తీవ్ర గాయాలైన జింకను పరిశీలించగా ముందు ఒక కాలు, వెనుక కాలు విరిగి పోయిందని చికిత్స నిమిత్తం మర్రిగూడ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మర్రిగూడ వెటర్నరీ ఆస్పత్రి అసిస్టెంట్ ఎల్లేష్ చికిత్స అందిస్తుండగా జింక మృతిచెందినట్లు తెలిపారు. భీమనపల్లి గ్రామస్థుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ ఎల్లేష్ పోస్టుమార్టం చేసిన తర్వాత అనంతరం ఖననం చేసినట్లు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రవీందర్‌గౌడ్ తెలిపారు.

అద్దె బకాయికోసం తహసీల్దార్ కార్యాలయ భవనానికి తాళం



తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో బయటే కూర్చున్న రైతులు



చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 15: యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ తహసీల్దార్ కార్యాలయ భవనానికి 42 నెలలుగా అద్దె చెల్లించడం లేదని ఆగ్రహించిన భవన యజమాని సోమవారం తాళాలు వేశాడు. యజమాని వేసిన తాళాలను సిబ్బంది పగులగొట్టి లోనికి వెళ్లారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. చౌటుప్పల్‌కు చెందిన ఎంఏ. రషీద్‌కు చెందిన భవనాన్ని నెలకు రూ.46,500చొప్పున తహసీల్దార్ కార్యాలయ నిర్వహణ కోసం 2020 అక్టోబరు నుంచి అద్దెకు తీసుకున్నారు. యజమానికి అద్దె చెల్లింపు కోసం 2023 జూన్‌లో రూ.3లక్షలు, 2024 ఫిబ్రవరిలో రూ.3లక్షలు, 2024 మార్చి లో రూ. 1.50 లక్షల బిల్లులు చేసి ఎస్టీవో కార్యాలయానికి పంపించారు. ఈ బిల్లులు సచివాలయంలోని ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉండడంతో యజమానికి అద్దె డబ్బులు అందలేదు. 2024 మార్చి 31 నాటికి ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వస్తుందని రెవెన్యూ సిబ్బంది చెప్పడంతో యజమాని కొంత ఓపిక పట్టారు. అందులోనూ రంజాన్ ఉపవాసాలు ఉండటంతో యజమాని అద్దె ప్రయత్నాలు తాత్కాలికంగా పక్కన పెట్టారు. ఏప్రిల్ నెల కూడా సగం దాటిపోతుండడంతో అద్దె వసూలు చేసుకునేందుకు యజమాని సోమవారం ఉదయం 8.45 గంటలకు మూడు తలుపులకు తాళాలు వేసి వెళ్లిపోయారు. స్వీపర్, అటెండర్లు వచ్చేసరికి కొత్త తాళాలు ఉండడంతో విస్మయానికి గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని తహసీల్దార్ హరికృష్ణకు తెలిపారు. తహసీల్దార్ వెంటనే కార్యాలయానికి వచ్చి కొత్త తాళాలను పరిశీలించి యజమానికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. యజమాని నుంచి స్పందన రాకపోవడంతో తాళాలను పగుల గొట్టి లోనికి వెళ్లారు. తహసీల్దార్ కార్యాలయం కోసం అద్దెకు ఇచ్చిన భవనానికి సంబంధించి 42 నెలల అద్దె సుమారు రూ.20 లక్షలు రావాల్సి ఉందని భవన యజమాని ఎంఏ.రషీద్ తెలిపారు. 2020 అక్టోబరు నెలలో కార్యాలయ భవనాన్ని అద్దెకు ఇచ్చానని, అప్పటి నుంచి ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ ఒక్క రూపాయి కూడా అద్దె చెల్లించలేదని తెలిపాడు. తహసీల్దార్ కార్యాలయ భవనానికి సంబంధించి 24 నెలల అద్దె మాత్రమే చెల్లించాల్సి ఉందని తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. అందులోనూ 12నెలల అద్దెకు సంబంధించి బిల్లు చేసి పంపించాం. 12నెలలకు సంబంధించిన బిల్లు (అద్దె)ను చేయాల్సి ఉందన్నారు. గతంలో ఇచ్చిన బిల్లులు(చెక్కులు) ఎస్టీవోలో పెండింగ్ లో ఉన్నాయని త్వరలో పాస్ అవుతాయని తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా : ఒకరి మృతి

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 15: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం ధర్మారెడ్డిపల్లిలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సురవి కౌశిక్ హయత్‌నగర్‌లో పదో తరగతి చదువుతున్నాడు. గ్రామంలో జరుగుతున్న దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా తమ స్నేహితులు ఆరుగురు కలిసి గ్రామానికి చేరుకున్నారు. సోమవారం సాయంత్రం సురవి కౌశిక్ ఇంట్లో ఉన్న ట్రాక్టర్‌ను సరదాగా నడుపుదామని ఊరు బయటకు తీసుకెళ్లారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం(16) ట్రాక్టర్ నడుపుతుండగా మిగతా స్నేహితులు ఐదుగురు ట్రాక్టర్‌పై కూర్చున్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో శివం అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనలో ట్రాక్టర్‌పై కూర్చున్న సాయికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు పోలీసులకు సమాచారమివ్వడంతో సాయిని చికిత్సనిమిత్తం హైదరాబాద్ తరలించారు. శివం మృతదేహానికి పంచనామా అనంతరం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత


పూజలు చేసిన అనంతరం మాట్లాడుతున్న వీరేశం

కట్టంగూరు, ఏప్రిల్ 15: దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూరుకు చెందిన యాదవ కులస్థులు అంబేద్కర్‌నగర్‌లోని ఆలయంలో సోమవారం గంగదేవమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని అమ్మవారికి ప్ర త్యేక పూజలు చేసి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, మాజీ జడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, పెద్దగొల్ల ముక్కామాల వెంకన్న, రెడ్డిపల్లి సాగర్, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, కక్కిరేణి వెంకటేశ్వ ర్లు, ముక్కామాల శేఖర్, శ్రీను, గట్టిగొర్ల యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముక్కామాల యాదయ్య, ఉపాధ్యక్షుడు గంగరాజు, వెంకటేష్, లింగస్వామి పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రవిగౌడ్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 15: హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పాలకూరి రవిగౌడ్ అన్నారు. జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు రాజరికం నరసింహచారి, జక్కుల సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స.హ.చట్టంపై అవగాహన పెంచుకోవాలి

● సమాచార హక్కు చట్టం రాష్ట్ర మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు


సమావేశంలో మాట్లాడుతున్న వర్రె వెంకటేశ్వర్లు

దేవరకొండ, ఏప్రిల్, 15: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగ సఘం భవనంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతికి తావులేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో దోహదపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన హయాంలోనే లోక్‌పాల్, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు, రైతు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి పథకాలు అమలులోకి వచ్చాయని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని వెలికి తీయవచ్చని అన్నారు. చట్టం అమలులోకి వచ్చిన తర్వాత సామాన్యులకు గౌరవం పెరిగిందని, అధికారులు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. సమాచార హక్కు చట్టంపై మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యావేత్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ వల్లే సమాచార హక్కు చట్టం సాధ్యమైందని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల పథకాలు పేదలందరికీ న్యాయం జరిగేలా ఉన్నాయన్నారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. సమాచార హక్కు సాధన కమిటీ కార్యదర్శి కేతావత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు రమేష్, శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

'చేనేతలకు అంత్యోదయ కార్డు ఇవ్వాలి'

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15: జియోట్యాగ్ కలిగిన ప్రతీ చేనేత కార్మికునికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలని చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పోచం వెంకటేశ్వర్లు, అమ్మనబోలు ఎంపీటీసీ కొంపెల్లి సైదులు అన్నారు. చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం వారు మంత్రి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చేనేత త్రిఫ్ట్ పథకంలో 40శాతం సబ్సిడీ కొనసాగించాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించాలని అన్నారు. చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు, వెంకటేశ్వర్లు, రాజు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ అనురాధ అన్నారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి, పెండ్లిపాకల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డుల ను పరిశీలించారు. సుమారు 70 మంది రైతుల నుంచి ఇప్పటి వరకు 4,300 క్వింటాళ్ల ధా న్యాన్ని కొనుగోలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, కేంద్రం నిర్వాహకులు తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యదేవుని వ్రతాలు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 15: మండలంలోని మాండ్ర శివారులోని స్వర్ణగిరిపై గల పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులు సోమవారం సామూహిక సత్యదేవుని వ్రతాలు ఆచరించారు. పురోహితుడు ఉత్తరావల్లి నర్సింహచార్యులు ఈ వ్రతపూజలను నిర్వహించగా పలువురు దంపతులు కూర్చున్నారు. అదేవిధంగా పట్టాభిసీతారామ చంద్రస్వామి, మహాలక్ష్మీ మూల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నతుమ్మలగూడెం ఎంపీటీసీ ఉంద్ర భాగ్యమ్మలింగారెడ్డి, యాట వెంకన్న, ఉపేందర్, స్వామి, రామలింగం, గాలి గోపాల్, సుమిత్ర, పద్మ, శ్రీలేఖ, ప్రజ్ఞాపురం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

● మండల సర్వసభ్య సమావేశాల్లో ఎంపీపీలు


మాడ్గులపల్లి: సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీవిద్య

మాడ్గులపల్లి, తిరుమలగిరి(సాగర్), తిప్పర్తి, ఏప్రిల్ 15: ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలు, తండాల్లో తాగునీటి సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, చర్యలు తీసుకోవాలని మాడ్గులపల్లి, తిరుమలగిరి(సాగర్), తిప్పర్తి ఎంపీపీలు పోకల శ్రీవిద్య, ఆంగోతు భగవాన్‌నాయక్, నాగులవంచ విజయలక్ష్మీలింగారావు అన్నారు. సోమవారం ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నీటి సమస్య రాకుండా నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టడంతో పాటు పైపులైన్లు లీకేజీలు లేకుండా చూడాలన్నారు. పశువులకు సైతం నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీ సుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా ఐకేపీ కేంద్రాల్లో రైతులకు సమస్యలు రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎంపీపీలు సూ చించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా అభివృద్ధి పనులు ప్రారంభించకూడదని సూచించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.



తిరుమలగిరి (సాగర్): సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ భగవాన్‌నాయక్

● మాడ్గులపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ పోకల శ్రీవిద్య మాట్లాడుతూ నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఏఈ నరేష్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీడీవో తిరుమలస్వామి, ఎంఈవో బాలాజీనాయక్, పశువైద్యాధికారి వినయ్‌కుమార్, ఏవో సైదానాయక్, మండల అధికారులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్ మాట్లాడారు. వేసవి తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సరిపడా నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యపై పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా విద్యుత్ ఏఈ సౌజన్య మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ యాదగిరి, ఇన్‌చార్జి ఎంపీడీవో రమేష్, ఎంపీటీసీలు రాకేష్, కాశయ్య, భార్గవి, సుజాత, రామనర్సమ్మ, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు పం కజ్‌శర్మ, ప్రదీప్‌రెడ్డి, ఏవో జానకిరాములు, పశువైద్యాధికారి డాక్టర్ కేశవ్‌అజ్మీరా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

● తిప్పర్తిలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలను గ్రామ ప్రత్యేక అధికారులు వెనువెంటనే గుర్తించి పరిష్కరించాలని అన్నారు. ధరణిలో సమస్యలను పరిష్కరించాలని పలువురు పెట్టుకున్న అర్జీలకు ఎలాంటి వివరణలు, సలహాలు ఇవ్వకుండా అధికారులు తిరస్కరిస్తున్నారని సమావేశంలో చర్చించారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించడానికి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో పెరుగుతున్న వైరల్ జ్వరాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి గ్రామంలో పారిశుధ్యం పూర్తి స్థాయిలో నిర్వహించేలా ఎంపీడీవో చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి. స్వప్న, ఏవో సన్నిరాజు, ఎంఈవో కె.అరుంధతి, మిషన్ భగీరథ ఏఈ గంగాభవాని, ఏపీఎం శ్రీదేవి, వెటర్నరీ వైద్యాధికారి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజయలక్ష్మి

వారం రోజులుగా రైతుల పడిగాపులు

● మొదలు పెట్టని ధాన్యం కొనుగోళ్లు

● హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత


మర్రిగూడలోని ఐకేపీ కేంద్రంలో ధాన్యం రాశులు

మర్రిగూడ, ఏప్రిల్ 15: వారం రోజులైనా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణంలో మార్పులతో అన్నదాతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని పంట పండించి కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని తీసుకువచ్చారు. వర్షం వస్తే ధాన్యం అంతా ఆగమాగమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మర్రిగూడ మండలంలోని ఎర్రగండ్లపల్లి, మర్రిగూడ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఇప్పటి వరకు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట తీసుకువచ్చిన ధాన్యానికి తేమశాతం చూసినా తాలు ఉందని, తూర్పార పట్టాలని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. మరికొంత మంది రైతులు ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రానికి తీసుకుచ్చిన ధాన్యానికి తేమశాతం కూడా చూడలేదని, ధాన్యం రాశులుగా పోసి ఉన్నాయని వారు చెబుతున్నారు. అదేవిధంగా వారం రోజుల నుంచి ఈ కేంద్రాల్లో హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు సమయ వేళలు పాటించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైన వీవోఏలు, కంప్యూటర్ ఆపరేటర్లకు పనులు అప్పగిస్తున్నారని అన్నారు. దీని వల్ల ధాన్యం కొనుగోలుకు ఆలస్యమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం వస్తే ధాన్యం తడిసి ముద్దవుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రెండు కేంద్రాల్లో ఆరు లారీలకు సరిపడా 3,600 క్వింటాళ్ల ధాన్యం ఉందని రైతులు వెల్లడిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర అందించాలని కోరుతున్నారు. ఈ ఆరోపణలపై ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జి సీసీలు భారతమ్మ, శ్రీశైలంను వివరణ కోరగా కొనుగోలు కేంద్రం ప్రారంభమై వారం రోజులైంది. ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు.

వారం రోజులైనా తేమశాతం చూడలేదు



కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం రోజులైంది. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి వారం రోజులైనా అధికారులు ఇప్పటి వరకు మ్యాచర్ చూడలేదు. ధాన్యం కల్లంలోనే ఉంది. అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి.

● సీతా వెంకటయ్య, రైతు, ఎరుగండ్లపల్లి

ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి ?!

● ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి


చండూరులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మనోహర్‌రెడ్డి

చండూరు, మర్రిగూడ, ఏప్రిల్ 15: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం చండూరు, మర్రిగూడ మండల కేంద్రాల్లో నిర్వహించిన మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నరేంద్రమోదీ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, నిరుపేదలకు కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిగా చేస్తే సంక్షేమ పథకాలు మరిన్ని అందుతాయన్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యను గెలిపించాలని కోరారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలుచేయని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా అమలు చేయలేని హామీలు ఇచ్చి అడ్డదారిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు మానుకుని ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని సూచించారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, నాయకులు బొబ్బల మురళీమనోహర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, కాసాల జనార్ధన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, మర్రిగూడలో పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు బోయపల్లి రాజుగౌడ్, పందుల రాములుగౌడ్, వేనేపల్లి శ్రీనివాసరావు, గోపాల్, రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పినవూరలో ఇంటింటికీ బీజేపీ

పెద్దవూర: మండలంలోని పినవూరలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ ప్రభారి చాడ శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ పేదలకు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులతో కూర్చొని చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చలమల్ల వెంకట్‌రెడ్డి, ఏరుకొండ నర్సింహ, నాయకులు జె.వెంకటయ్య, ఏరుకొండ పద్మ, రవి, నాగరాజు, వినోద్, సరిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు మలిగిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద బీజేపీ పార్లమెంట్ నల్లగొండ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వస్కుల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టేపు గోవర్ధన్, మండల జనరల్ సెక్రటరీ పాండునాయక్, గిరిజనమోర్చ అధ్యక్షుడు రాజునాయక్, మండల నాయకుడు గోపిడి కిషన్‌రెడ్డి, అంతిరెడ్డి, లక్ష్మణ్, విజయ, నందునాయక్ పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం

మిర్యాలగూడ, ఏప్రిల్ 15: మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో సాయంత్రం 4గంటలకు జరిగే సన్నాహక సమావేశానికి మంత్రి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, డీసీసీ శంకర్‌నాయక్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల, గ్రామ అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జిలు పార్టీ ముఖ్య నాయకులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సన్నాహక సభను విజయవంతం చేయాలి

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించే కాంగ్రెస్ సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్నాహక సమావేశానికి భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రానున్నట్లు తెలిపారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సన్నాహక సభా స్థలాన్ని ఆయన పరిశీలించారు. సమావేశంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, టీపీసీసీ మేనిఫెస్టో సభ్యుడు చామల శ్రీనివాస్, మునిసి పల్ కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశం రేపు

దేవరకొండ, ఏప్రిల్ 15: దేవరకొండ శివసాయి గార్డెన్‌లో ఈ నెల 16వ తేదీన బీఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీమంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

శ్రమకు తగిన కూలి ఇవ్వాలి

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 15: ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తున్న కూలీలకు శ్రమకు తగిన కూలి ఇవ్వాలని సీపీఎం నాయకుడు వేములకొండ పుల్లయ్య డిమాండ్ చేశారు. మండలంలోని రాజవరం గ్రామంలో సోమవారం ఉపాధి పనులు నిర్వహిస్తున్న ప్రదేశానికి వెళ్లి వారితో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీకి ప్రతీ రోజుకు రూ.300 వేతనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో పని ప్రదేశంలో కూలీలకు తగిన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మున్ననూరు లింగయ్య, యలకాని పెదకనకయ్య, లింగయ్య, మల్లిఖార్జున్, పార్వతమ్మ, శైలజ, మహేష్, సైదయ్య, రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నల్లగొండటౌన్, ఏప్రిల్ 15: ఎస్‌బీఐ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎస్‌బీఐ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షుడు ఎన్.రాధాకృష్ణ అన్నారు. పట్టణంలోని రెవెన్యూ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన ఎస్‌బీఐ పెన్షనర్స్ అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పదవీ విరమణ పొందిన సభ్యులందరు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలన్నారు. సభ్యుల సంక్షేమం కోసం యూనియన్ నాయకులు ఎప్పటికప్పుడు యాజమాన్యంతో సంప్రదింపులు జరపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎ.రమేష్ బాబు, కోశాధికారి మోహన్‌రావు, నాయకులు పిభాస్కర్‌రావు, మోహన్‌రాజు, శ్రీనివాసులు, సత్యనారాయణ, జగన్నాథచారి, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హాలియాలో అగ్నిమాపక వారోత్సవాలు


ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

హాలియా, ఏప్రిల్ 15: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా హాలియా మునిసిపాలిటీలోని బస్టాండ్‌లో సోమవారం అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించి అగ్నిప్రమాదాలు జరిగినప్పుడే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, నివారణ చర్యలను అవగాహన కల్పించారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మన్ కోటేశ్వర్‌రావు, హుస్సేన్, నాగుల్‌మీరా, శంకర్, మోహన్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

మిర్యాలగూడ టౌన్: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా పట్టణానికి చెందిన బండారు ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

మిర్యాలగూడ టౌన్: బంజారా మహిళా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాలయాల్లోని చిన్నారులకు పరీక్ష సామగ్రి, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ఈసీ గోపాల్ మాట్లాడుతూ విద్యాలయాల అభివృద్ధికి సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆనంద్ చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సుజాత తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: బీజేపీ మేనిఫెస్టోలో బీసీల ఊసే ఎత్తకపోవడం సరికాదని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, కులగణన, అభివృద్ధికి సంబంధించిన ఒక్క అంశం మేనిఫెస్టోలో లేకపోవడం దురదృష్టకరమన్నారు.

శాలిగౌరారం: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న అన్నారు.

దేవరకొండ: పార్లమెంట్ బీజేపీ నల్లగొండ అభ్యర్థి సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాళ్ల వెంకటేష్‌యాదవ్ కోరారు. దేవరకొండలో ప్రచారం నిర్వహించారు.

చిట్యాల: భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సంజయ్‌దాస్ కోరారు. సుస్థిర అభివృద్ధి, సురక్షిత భారతం కోసం బీజేపీని గెలిపించాలని అన్నారు.

నార్కట్‌పల్లి: భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. ఏపీలింగోటంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు.

చండూరు: దేశంలో, రాష్ట్రంలో పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ చండూరులో ప్రచారం నిర్వహించారు. చట్టసభల్లో వామపక్ష పార్టీ అభ్యర్థులు లేకపోతే రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు.

చిట్యాలరూరల్: కష్టజీవుల హక్కుల కోసం, పాలకుల అవినీతిపై ప్రశ్నించే ధైర్యం కమ్యూనిస్టులకే ఉందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. మండలంలోని వెలిమినేడులో జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. జహంగీర్ నామినేషన్‌ను ఈనెల 19న భువనగిరిలో వేయనున్నారని కార్యక్రమానికి పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్ హాజరుకానున్నట్లు తెలిపారు.

చిట్యాలరూరల్: చిట్యాల మండలం వెలిమినేడుకు చెందిన గోదుమగడ్డ కరుణాకర్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. కరుణాకర్‌రెడ్డికి భార్య కావ్య, కుమార్తె చార్విరెడ్డి ఉన్నారు. పదో తరగతి స్నేహితులు కలిసి రూ. 66 వేలను సేకరించారు. ఆ డబ్బులను చార్విరెడ్డి పేరిపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి భార్య కావ్యకు అందజేశారు.

గుర్రంపోడు: మండలకేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం కోసం విరాళాలు సేకరించి నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

నిడమనూరు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మేరెడ్డి సురేందర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని మారుపాకలో మృతి చెందిన కాంగ్రెస్ నేత సురేందర్‌రెడ్డి మృతదేహానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. సురేందర్‌రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనేక పదవులు చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేశాడని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మంత్రితో పాటు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు నివాళులర్పించారు.

హాలియా: పట్టణంలోని టైం పాఠశాలలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలను పాఠశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 15: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన మండలంలోని లావూడితండాలో సోమవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... లావూడితండా గ్రామానికి లావూడి శంకర్ అనే వ్యక్తి అదే గ్రామంలో చెందిన లావూడి మీరా ఇం ట్లో ఒక గదిని అద్దెకు తీసుకొని ఆ గదిలో సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచాడు. సమాచారం అందుకున్న సివిల్ సప్లయ్ ఆర్ఐ సత్యనారాయణసింగ్‌తో కలిసి దాడి చేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నరేష్ తెలిపారు. శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినా, తరలించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేష్ హెచ్చరించారు.

నిడమనూరులో పోస్టల్ ఉద్యోగి అదృశ్యం

నిడమనూరు, ఏప్రిల్ 15: నిడమనూరులో ఓ యువతి అదృశ్యమైంది. నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన రమావత్ శ్రీను కుమార్తె ఉదయశ్రీ (21) నిడమనూరు మండల కేంద్రంలోని పోస్టల్ కార్యాలయంలో తొమ్మిది నెలలుగా పోస్టుఉమెన్‌గా విధులు నిర్వహిస్తోంది. మిర్యాలగూడలోని తన బాబాయి ఇస్లావత్ రవి ఇంట్లో ఉంటూ ప్రతీరోజు కార్యాలయానికి వస్తూ విధులు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో ఈనెల 12వ తేదీన డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి ఇంతవరకు ఇంటికి రాలేదు. చుట్టుపక్కల మరియు బంధువుల ఇళ్లలో విచారించినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమార్తె కనిపించడం లేదని ఉదయశ్రీ తండ్రి శ్రీను సోమవారం నిడమనూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

CLASSIFIEDS

కావలెను

★ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000. సంప్ర॥ 7075656208

AJV_182865

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/-Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST
9985413656
9985413365
SURYAPET DIST
9703618713,
9985401015
YADADRI BHONGIRI DIST
9177572576